ఇందిరా చౌక్‌కు పూర్వ వైభవం

విశాలాంధ్ర - పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పలాస ఇందిరా చౌక్ కు పూర్వ వైభవం తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. మంగళవారం నూతనంగా తయారుచేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట పట్టణాల విస్తరణలో భాగంగా ఇందిరమ్మ విగ్రహాన్ని తొలగించగా తిరిగి విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం దశాబ్దాల కాలంగా ప్రజల మదిలో ఇందిరా చౌక్ గానే ఉండిపోయిందని మరల అక్కడ విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూర్వ వైభవం తెస్తామన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువు మృతి

- వైద్యులు రాత్రి సమయంలో ఆసుపత్రిలో లేకపోవడమే ఈ మృతికి ప్రధాన కారణం
- వైద్యులు నిర్లక్ష్యం వలనే పసికందు మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపణ
- ఆస్పత్రి సమీపంలో కుటుంబ సభ్యుల నిరసన

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో బుధవారం ఉదయం ఓ మగ శిశువు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివారాల్లోకి వెళితే...నందిగాం మండలం కైజోల గ్రామానికి చెందిన పద్ద శ్రావణి (26) నిండు గర్భిణి 24 గంటల ముందు కాన్పు కోసం ఆసుపత్రిలో చేరారు. బుధవారం వేకువజామున శ్రావణి కి పురిటినొప్పులు అధికమయ్యాయి. వైద్యులు అందుబాటులో లేక పోవడంతో సిబ్బంది కాలయాపన చేశారు. ఉదయం 6 గంటల సమయంలో ప్రసూతి వైద్యురాలు ఆమెకు సాధారణ కాన్పు చేశారు. ఆ కాన్పులో ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. అప్పటికే అస్వస్థకు గురైన మగ శిశువు కొద్దిసేపటికి మృతి చెందాడు. పసికందు మృతికి ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం కారణమని బంధువులు ఆసుపత్రిలో నిరసనకు దిగారు. అనంతరం కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ..నార్మల్ కాన్పు అవుతుందని మీరు ఈరోజే ఆసుపత్రిలో చేరిపోండి అని వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులకు అన్నారు.అదే రోజు రాత్రి నొప్పులు రావడానికి మాత్రలను ఇచ్చారని, అర్ధరాత్రి సమయంలో శ్రావణి కి నొప్పులు రావడం నెమ్మదిగా మొదలయ్యాయని, వేకువజామున నాలుగు గంటల సమయానికి అధిక పురిటినొప్పులు రావడం జరిగిందని, ఆ సమయానికి రాత్రి భాగంలో ఉండవలసిన వైద్యులు ఎవరూ లేరని, వైద్యురాలు ఉదయం 6:00 గంటల సమయానికి ఆసుపత్రికి చేరుకున్నట్లు కుటుంబ సభ్యులు అన్నారు. నార్మల్ కాన్పు చేయగా అప్పటికే శిశువు పూర్తిగా అస్తవస్థకు గురై బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు, సిబ్బంది తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాత్రి సమయంలో ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడమే ఈ మృతికి ప్రధాన కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆపరేషన్ థియేటర్ నుండి అరుపులతో రావాల్సిన శిశువు మరణ వార్త విని, నాలుగు కేజీల బరువుతో అందంగా ఉన్న మగ శిశువును చూసి ఒక్కసారిగా కుటుంబ సభ్యులు బోరున... ఏడుస్తూ... డబ్బులు లేక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పిస్తే ఇక్కడ వైద్యులు మా బిడ్డ ప్రాణాలు తీసేసారే దేవుడా.. అంటూ కన్నిరుమున్నీరు కార్చుకున్నారు.

వైద్యులు వివరణ

సరైన సమయానికే కాన్పు చేశామని, కాన్పు సులభంగానే జరిగిందని, అయితే కాన్పు చేసే సమయంలో శిశువు మెడ మధ్యలో రెండు బొడ్డు తాడ్లు బలంగా ఉండడంతో ఊపిరి సరిగ్గా అందలేక అస్తవస్థకు గురై మృతి చెందినట్లు ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ స్రవంతి మీడియాకు తెలియజేశారు.

ఏపీపీ శ్రీనుకు ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం జిల్లా కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన కింజరాపు శ్రీనును శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకర్ బుధవారం అభినందించారు. విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీనుకు మిఠాయించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్న శ్రీనుకు ఈ పదవి దక్కడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. మృదు స్వభావి, స్నేహశీలి, అందరితో కలివిడిగా ఉండే శ్రీను వంటి వ్యక్తులు ఈ పదవులకు మరింత వన్నె తేవాలని ఆయన ఆకాంక్షించారు. మరింత బాధ్యతగా వ్యవహరించి పేదలకు న్యాయ సేవలు అందజేయాలని శ్రీనును కోరారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని నిరుత్సాహ పడవద్దని చెప్పారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి, కళింగపట్నం,కపాసుకుద్ది గ్రామాలలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా చర్చలను నిర్వాహకులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా కవిటి గ్రామంలోని చర్చిలో మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినాన చుట్టు పక్కల గ్రామాల నుండి క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో చర్చికి వచ్చి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరంగి మధు, బెందాళం సురేష్, బి.శివ, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు రచయిత లోకనాథం

విశాలాంధ్ర - జలుమూరు : విజయవాడలో ఈనెల 28 నుంచి జరగనున్న ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు సిక్కోల నుండి పలువురు రచయితలకు ఆహ్వానం అందింది. ఇందులో జలుమూరు మండలం కరవంజ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు ప్రముఖ సాహిత్య వేత్తలోకనాథం సత్యానంద మాస్టర్ కి ఆహ్వానం రావడం జలుమూరు మండలం ప్రజలతోపాటు కరవంజ ప్రజలు అభినందించారు. సంఘం పెద్దలు 1976 బ్యాచ్ మిత్రులు ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జీవిఎస్. మూర్తి వంటి వారు అభినందించారు. ఉపాధ్యాయుడిగా అనేకమంది విద్యార్థులకు తీర్చిదిద్ది రచయిత సాంస్కృత విభాగంలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగాంచిన లోకనాథం సత్యానంద మాస్టర్ ఆరవ ప్రపంచ తెలుగు పాల్గొనడం ఆనందదాయకమైన అన్నారు. ఈ నెల 28న విజయవాడలో ఈ కార్యక్రమం జరుగుతుందని మాస్టారు తెలియజేశారు.

సేవా తత్పరుడు సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రముఖ వ్యాపారవేత్త, ఎస్ఎస్ఆర్ చారిటీబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు కరోనా కష్ట కాలం లో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసిన సిబ్బందికి ఆర్థికంగా, నిత్యావసరాల వస్తువుల ఇస్తూ ఆదుకోవడం మరువలేని విషయం అని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం నాయకులు శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. విద్యాసంస్థ ల యాజమాన్యాల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు సేవలను కొనియాడుతూ ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తమ సిబ్బంది కష్టాలు తెలుసుకొని వారికి కష్ట కాలం లో అండగా నిలవడం ఎంతో ఆనంద దాయకం అన్నారు. కరోనా కష్ట కాలం ఎందరో అబ్బాగ్యుల ఆకలి తీర్చిన ఘనత సూర దే అన్నారు. అందరూ డబ్బును సంపాదిస్తారు కానీ అందులో కొందరికే సేవా గుణం ఉంటుందన్నారు. సేవాగుణం సూర శ్రీనివాసు లో మెండుగా ఉందని ఈయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు తోచిన సహాయాన్ని ఇతరులకు చేయాలని అదే మానవత్వం అన్నారు. కష్టకాలంలో ఉన్న వారికి ఒక పూట మనం ఆకలితో ఉండైనా అవతల వారికి ఒక పూట తిండి పెట్టాలని అప్పుడే మానవ జన్మకు సార్థకత లభిస్తుంది అన్నారు. ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తానని, కష్టకాలంలో నన్ను సంప్రదిస్తే నాకు వీలైనంత సహాయం చేసేందుకు ముందుంటానన్నారు. ప్రతి ఒక్కరూ సేవ చేయడానికి అలవాటు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సాయి విద్యా మందిర్ కరస్పాండెంట్ బి లక్ష్మణరావు, న్యూ సెంట్రల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడవద్దు అండగా ఉంటా...!

- బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన ఎమ్మెల్యే గొండు శంకర్
- పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గొండు శంకర్ అండగా నిలిచారు. నగరంలోని దమ్మలవీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి రోడ్డున పడిన ఫాతిమా బేగం కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే శంకర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఫాతిమా బేగం ఫుట్ పాతులపై బొమ్మలను విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. ఈ అగ్ని ప్రమాదంలో రెండు లక్షల రూపాయలు విలువచేసే బొమ్మలు, లక్ష విలువ చేసే నగదు, ఇతర గృహోపకరణాలు, దుస్తులు సర్వం అగ్నిలో కాలిపోయి బూడిదైపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి తన వంతుగా 10,000 రూపాయల నగదుతో పాటు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులను, దుస్తులను అందజేశారు. స్థానిక తహసీల్దారుకు ఫోన్ లో మాట్లాడి తక్షణమే ఆర్థిక సహాయం అందించేలా చర్యలు చేపట్టారు. వెంటనే తహసిల్దార్ స్పందించి రూ. 10,000 కూడా ఆ కుటుంబానికి అందజేశారు. త్వరలోనే ఆ కుటుంబానికి ప్రభుత్వం పరంగా రావలసిన సౌకర్యాలు అందేలా చూస్తానని హామీని ఇచ్చారు. మానవత్వంతో స్పందించి తక్షణ సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే గుండు శంకర్ కు స్థానిక ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలతో మానవాళికి మేలు : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఏసుక్రీస్తు లోకరక్షకుడని, ఆయన ఆశీస్సులు అందరికీ ఉండాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అన్ని చర్చిల్లోను ఎమ్మెల్యే శంకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు బుధవారం నిర్వహించారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతి దూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని పిలుపునిచ్చారు. రూరల్ మండలం గార మండలం పరిధిలోని అన్ని చర్చిల్లో ఎమ్మెల్యే శంకర్ సతీమణి, శ్రీకాకుళం నియోజకవర్గ టిడిపి తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు.

జిల్లా ఎస్సీ,ఎస్టీ మోనటరింగ్ కమిటీ మెంబర్‌గా తోట రాము

విశాలాంధ్ర - ఆముదాలవలస : జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్‌గా ఆమదాలవలస మున్సిపాలిటీ 7వ వార్డుచింతాడ గ్రామానికి చెందిన తోట రాములును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తనకు ఉత్తర్వులు కాపీ అందజేసి నట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పోలీస్ సూపరిండెంట్, జిల్లా ఎంపీ, ఎమ్మెల్సీ శాసనసభ్యులు కీలక ప్రతిని ధులుగా ఉన్న ఈ కమిటీలో రాములుకు అవకాశం దక్కింది. రాములు తెలుగుదేశం పార్టీ తరఫున ఆము దాలవలస మున్సిపల్ ఎన్నికలలో రెండు సార్లు పోటీలో తలపడ్డారు. టిడిపి పార్టీకి రవి కుమార్‌కు విధేయుడుగా ఉన్న రామును కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడంపై పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు. తన నియామకం పట్ల జిల్లా కలెక్టర్‌కు, స్థానిక శాసనసభ్యులు కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. మెంబర్గా ఎంపికైన తోటరాముకు పలువురు ప్రతినిధులు అభినందనలు తెలిపారు. వారిలో టీడీపీ నాయకులు జి.మోహనరావు, యాదవ సంఘం నాయ కుడు నాగళ్ళ మురళి యాదవ్ ప్రకాష్‌రావు ఉన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మా లక్ష్యమని ఉద్దానం అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు తామాడ లక్ష్మణ రావు అన్నారు. సంత బొమ్మాళి మండలం, సీతానగరం గ్రామానికి చెందిన గరికి శ్రీను బతుకుతెరువు కోసం హైదరాబాద్ వెళ్లి కుటుంబంతో కూలిగా పని చేసుకుంటూ ఉండేవారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. భార్య బుజ్జి సైతం అనారోగ్యంతో ఉంటూ, ఇద్దరు ఆడపిల్లలుతో ఉన్నారు. మృతుని తల్లి చేపలు అమ్ముకుంటూ జీనవనోపాధి సాగిస్తుంది. నిరుపేద కుటుంబం రెక్క ఆడితే గానీ జీవనం సాగదని తెలుసుకున్న సొసైటీ సభ్యులు బుధవారం 10,000 వేలు నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు మండల మహేష్, చింత మోహన్‌రావు, గొండిరవి, దండుపాటి పవన్ కుమార్, తామాడ కోదండరావు, కోళ్ల కృష్ణారావు, లిమ్మాడ నాగరాజు, గుంట భాస్కరరావు, కొంకి మోహిని, మండల సంతు, బొడ్డు రజిని, అంగ సీత, తామాడ మీనా, చింత దివ్య, లక్ష్మి ప్రశన్న, బాలక. సౌదామని, గనగళ్ళ. ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు జీవితం స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే కూన

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఏసుప్రభువు జీవితం స్ఫూర్తిదాయకమని ఆమ దాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆ మదాలవలస పట్టణం చిట్టెమ్మ క్వార్టర్స్ లో గల షిలోహు ప్రార్థనా మందిరంలో మెండ విమల మ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు మెండ శ్రీని వాసరావు బుధవారం నిర్వహించు క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మానవత్వమే ప్రజలందరి మతం కావాలని, ఏమత సందేశమైన సోదర భావాన్ని, సమాజ శ్రేయస్సు ను ఆకాంక్షించేదిగా ఉండాలని చెప్పారు. ఏసుప్రభువు జీవితం ఓర్పు, సహనం, శాంతి, దయ లక్షణాలు కలిగి ఉన్నాయన్నారు. విభిన్న సంస్కృతులు, ఆచార వ్యవరాలున్న భారత్, ఒక వసుదైక కుటుంబంగా ప్రపంచానికి ఆదర్శ నీయంగా నేడు నిలుస్తుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతిఒక్కరూ కృషిచేసినప్పుడు మంచి సమా జం ఏర్పడుతుందన్నారు. సమాజంలో శాంతియు త వాతావరణం ఏర్పడేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అని చెప్పారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం పేదలకు వస్త్రములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరహాల నరసింహులు, జల్లేపల్లి రామారావు, అరుణ్‌కుమార్, పృథ్వి లాల్, మోహ న్ రావు, పాస్టర్ మెండ శంకర్, ఆనందరావు పాల్గొన్నారు.

ఘనంగా అటల్ శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - రణస్థలం : దివంగత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే నడు కుదిటి ఈశ్వరరావు(ఎన్ ఈ ఆర్) మాట్లాడుతూ వాజపేయి ప్రధానిగా తన దైన ముద్ర వేశారు అని, ఆయన గొప్ప గొప్ప సంస్క రణలు తీసుకు వచ్చి దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లింగాల వలస సర్పంచ్ లుకలాపు అప్పల నాయుడు, ఎక్స్ జెడ్పిటిసి గొర్లె లక్ష్మణరావు, సాదు మల్లేశ్వరరావు, బిజెపి నాయకులు గొర్లె శ్రీహరి, మీసాల గిరిబాబు, గోపిన కృష్ణారావు, నడుకుదిటి చినబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

బురిడీకంచరాంలో విస్తృతంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - పొందూరు : మండలం బురిడీ కంచరాం గ్రామంలో మండల టిడిపి కార్యదర్శి వందాన మురళీకృష్ణ ఆధ్వర్యంలో ముమ్మ రంగా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆ గ్రామ టిడిపి పెద్దలు, కార్యకర్తలు ఇంటింటా సభ్యత్వ నమోదు చేపట్టారు. ప్రభుత్వపథకాలు, గ్రామాభివృద్ధి, ప్రగతి పథంలో నడుస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల ముందుంచే ప్రచారం ముమ్మరంగా చేపడుతూ స్వచ్ఛందంగా వచ్చే కార్యకర్తలకు అభిమానులకు సభ్యత్వ నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ప్రతినిధులు, యువజన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న ఇంటిలో చోరీ...

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీలో స్థానిక అయ్యప్ప నగర్ లో ఓ నిర్మాణంలో ఉన్న ఇంటిలో బుధవారం వేకువజామున గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాలుపడ్డాడు. ఈ మేరకు ఆ దృశ్యాలు సీసీ టీవీలో నమోదయ్యాయి. ఉదయం పలు గ్రూపులలో చక్కర్లు కొట్టాయి. ఇంటి యజమాని హేమ సుందర్ కు వివరాలు అడగగా.. ఇల్లు నిర్మాణంలో ఉండగా ఒక వ్యక్తి ఎంతో ఎంతో చాకిచక్యంగా తాళాలు పగలగొట్టి ఇంటిలో ఉన్న పలు సామాగ్రిని చోరీ చేసినట్లు తెలిపారు. ఈ చోరీ ఘటనపై టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

టీడీపీ సభ్యత్వాల నమోదులో స్టేట్ టాప్ 2 రెఫరల్‌గా లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ రెఫరల్ లో స్టేట్ టాప్ ర్యాంకర్‌గా పాతపట్నం నియోజిక వర్గం కొత్తూరుకు చెందిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్‌రావుకు నిలిచారు. టీడీపీ రాష్ట్ర కార్యాలయం పార్టీ సభ్యత్వ టాప్ రెఫరల్‌గా నిలిచిన 20 మందితో కూడిన జాబితాను విడుదల చేసింది అ జాబితాలో ప్రకారం స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా ప్రొద్దుటూరు నియోజిక వర్గంకు చెందిన కోటా వీరమోహన్ రెడ్డినిలవగా పాతపట్నం నియోజిక వర్గంలో కొత్తూరుకు చెందిన లోతుగెడ్డ తులసి వరప్రసాధరావు స్టేట్ సెకండ్ ర్యాంకర్‌గా నిలిచారు. పార్టీ సభ్యత్వ నమోదులో ఈ అరుదైన అవకాశం దక్కిన లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావు పార్టీలో చురుకైన నాయకుడు కొత్తూరు మండలపరిషత్ వైస్ ఎంపీపీగా పని చేస్తున్నారు. కాగా పార్టీ సభ్యత్వ నమోదులో రెఫరల్‌గా స్టేట్ టాప్ 2 ర్యాంకర్‌గా నిలిచిన టీడీపీ నేతలోతుగెడ్డ తులసి వరప్రసాద రావు ఇక్కడ మీడియా మాట్లాడుతూ టీడీపీ అధినేత సిఎం సిఎం సిఎం చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్‌ల పిలుపు మేరకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనలు తో గ్రామ స్థాయి పార్టీ కార్యకర్తలతో పలు సార్లు సమావేశాలు సభ్యత్వాలు నమోదకు గట్టి కృషి చేశాం అని అన్నారు. ఈ క్రెడిట్ తనతో పాటు ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు దక్కుతుంది అని పాతపట్నం టీడీపీ నేత వైస్ ఎంపీపీ లోతుగెడ్డ అన్నారు.

ఆరు నెలలుగా శ్రమ.... పంటలంతా భ్రమ

విశాలాంధ్ర - పోలాకి : రైతులంతా గత ఆరు నెలలుగా వరి పంట పై దృష్టి పెట్టి పంట పండించేందుకు విత్తనం మొదలుకొని పంట కోసేంత వరకు వేలాది రూపాయలు ఖర్చుతో పెట్టుబడి పెట్టి అహర్నిశలా కష్టపడి పండించిన వరి పంట అల్పపీడనాలుతో తేరుకోలేని రైతన్నలకు సుఖమేమి ఉందని రైతాంగానికి తీరని నష్టం జరిగిందని పోలాకి స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ లక్ష్మీనారాయణ వైస్ ఎంపీపీ కోట అప్పారావు సనపల అప్పలసూరి తదితర రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ రైతుకు కంటతడి పెట్టే పలు అల్పపీడనాలు గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలుతో రైతులు పొలాల్లో తిల్లు తిప్పలు లేకుండా వరికుప్పల చుట్టూ తిరుగుతూ నీరు చేరడంతో రైతులు కళ్ళల్లో కన్నీరు కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వంగాని రైతులను ఆదుకోక పోతే గ్రామ ప్రాంత రైతులు చేరుకోలేని పరిస్థితిని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా స్వర్గీయ అటల్ బిహారీ వాజాపేయ్ జయంతి

విశాలాంధ్ర - టెక్కలి : రాజకీయ దార్శనికులు బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజాపేయ్ శత జయంతి వేడుకలను స్థానిక బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా బిజెపి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు చేతుల మీదుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందడానికి ప్రజలకు కుల, మతాలకతీతంగా స్వచ్ఛమైన పాలన ప్రజలకు అందించడమే ముఖ్యమని అన్నారు. ప్రజలందరూ అతను ఆశయాలు పాటించి ముందుకు వెళ్లాలని, ప్రతి పౌరుడు దీని అమలయ్యే విధంగా చూడా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ ఏదూరు కామరాజు, నందిగాం మండల ప్రధాన కార్యదర్శి కొండాల జగన్నాథం, బూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

నిస్వార్థ నిరాడంబరం ప్రజా సేవకులు డోల సీతరాములు నాయుడు : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : నిస్వార్థ నిరాడంబర ప్రజా సేవకులు అజాతశత్రువు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ డోల సీతారాములు నాయుడని నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం పోలాకి సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 93వ డోల సీతారాములునాయుడు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత డోల సీతారాముల నాయుడు ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ అని అన్నారు. ఏసుక్రీస్తు పుట్టినరోజు మరియు భారతదేశ చరిత్ర మచ్చలేని నాయకులు స్వర్గీయ వాజ్పే పుట్టినరోజు ఆయన జన్మదినం కావటం ఒక మంచి రోజుని అన్నారు. ఆయన 5 సంవత్సరాల రాజకీయ జీవితంలో 50 సంవత్సరాల జ్ఞాపకాలని గుర్తు చేశారు. ఆయన నడవడిక భావితరాలకు ముందు చూపు అని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మజ్జి రమణమ్మ మాట్లాడుతూ సీతారాములనాయుడు స్వర్గంలో ఉన్నా కులమత బేధాలు లేకుండా దగ్గరకు చేర్చుకునే ఆదరణ విధానం ఎన్నటికీ మరువలేమని కొనియాడారు. కుమారుడు డోల సుదర్శన్ రావు మాట్లాడుతూ పోలాకి లో డిగ్రీ కళాశాల కోసం ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వర్గీయ శ్రీ డోల సీతారాములు నాయుడు ఆయన ఉన్నంతకాలంలో ప్రజాసేవకే అంకితంతో పనిచేసిన నాయకుడు మరి పుట్టబోరని అన్నారు. ఈయన చేసిన సేవలు 1965 సంవత్సరంలో డోల గ్రామానికి ఏకగ్రీవ సర్పంచ్ గాను 1978 సంవత్సరంలో నరసన్నపేట నియోజకవర్గానికి శాసనసభ్యులుగా అభివృద్ధి పథంలో నడిపించారు. అలాగే 1981 నుండి 1991 వరకు సుదీర్ఘకాలంలో శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగాను కొనసాగారు. 1992 నుండి 1994 వరకు ఆముదాలవలస సహకార చక్కెర కర్మాగారానికి చైర్మన్ గాను వ్యవహరించారు. 2005 సంవత్సరం నుండి 2007 సంవత్సరం వరకు బ్యాంకు అధ్యక్షులుగా సేవలు అందించిన ఘనత దివంగత శ్రీ డోల సీతారాములునాయుడకే చెందుతుందని, ఎన్నటికీ మరువలేమని ప్రజా ప్రతినిధులు అన్నారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వర్గీయ శ్రీ డోల సీతారాములునాయుడు విగ్రహానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ మాజీ డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరావు మాజీ డిసిసిబి చైర్మన్ డోల జగన్ డోల తిరుమలరావు ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ రోణంకి కృష్ణంనాయుడు మండల నీటి సంఘం అధ్యక్షులు మిరియాపిల్లి వెంకట అప్పలనాయుడు బైరి భాస్కరరావు ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ మజ్జి లక్ష్మీనారాయణ లుకలాపు రాంబాబు యారాబాటి వెంకటరమణ నారాయణదాసు వల్లంనాయుడు మాస్టారు నాయుడు మాస్టారు చిన్నప్పన్న మాస్టారు ప్రజా ప్రతినిధులు ప్రజాభిమానులు నివాళులర్పించారు.

గుండెపోటుతో మాజీ వైస్ ఎంపీపీ, తాజా వైస్ ఎంపీపీ ప్రతినిధి కాకర్ల మృతి



విశాలాంధ్ర - పొందూరు : ప్రముఖ ఖాదీ, చేనేత వస్త్ర వ్యాపారవేత్త, మాజీ మండల వైస్ ఎంపీపీ, తాజా వైస్ ఎంపీపీ ప్రతినిధి, మాజీ శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ కాకర్ల రాజారావు(55) గుండే పోటుతో బుధవారం మృతి చెందారు.స్థానిక కొండకవీధి దుకాణం నుండి ఇంటికి వెళుతున్న సమయంలో రాజారావు ఒక్కసారి కుప్పకూలిపోయాడు. షాపులో పనిచేసే ఉద్యోగులు వెంటనే రాజారావుకు స్థానిక పివిఎస్ రామ్మోహనరావు ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజారావు సతీమణి చెల్లమాంబ ప్రస్తుతం మండల పరిషత్ ఉప ఎంపీపీగా ఉన్నారు. మృతుడు తండ్రి మాజీ సర్పంచ్ కాకర్ల పైడి లింగం ఇటీవల కాలం లోనే మృతి చెం దారు. సంవత్సర వ్యవధిలోని వరుసగా తల్లి,తండ్రుల కోల్పోయిన కుటుంబంలో నేడు ఇంటికి పెద్ద కుమారుడైన రాజారావు పరలోక ప్రాప్తి కావడం గ్రామంలో విషాద ఛాయలు అలము కున్నాయి. మృతినికి ఇద్దరు కుమారులు ఉన్నారు. రాజారావు మృతి పట్ల టిడిపి వైసిపి వర్గ నేతలు దిగ్భాంతి వ్యక్తం చేశారు. ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవి కుమార్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, జడ్పి టిసి లోలుగు కాంతా రావు, మండల టిడిపి అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన రావు, ఎంపీపీ కిల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ వందన శ్రీదేవి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బడాన సునీల్, టిడిపి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు బడాన శేషగిరి నాయుడు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పొందూరు సర్పంచ్ రేగిడి లక్ష్మి, మాజీ సర్పంచులు అనకా పల్లి విజయ లక్ష్మి, గంగిరెడ్ల ఉమాదేవి, కోరు కొండ విజయలక్ష్మిలు, టీడీపీ, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు, గాడు నాగరాజులు వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

ఒడియా స్కూల్ కాంప్లెక్స్‌లు కొనసాగించాలి



విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్ పాఢీ, బృందావన దోళాయి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రత్యేకంగా ఒడియా మాధ్యమం ఉపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్‌లను రద్దు చేసి పునం`వ్యవస్థీ కరణలో భాగంగా ఒడియా ఉపాధ్యా యులను వివిధ తెలుగు స్కూల్ క్లస్టర్లలో విలీనం చేయడం వలన ఒడియా ఉపాధ్యాయులు ఆందోళన చెందు తున్నారు. ఒడియా మాధ్యమం ఉపాధ్యాయులు ప్రథమ భాష ఒడియా మరియు ఇతర సబ్జెక్టులు ఒడియా మాధ్యమంలో బోధిస్తారు. వారిని తెలుగు మాధ్యమం కాంప్లెక్స్‌ల్లో విలీనం చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యా యొక్క నిర్దిష్టమైన విద్యాపరమైన లక్ష్యాలు విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు చేరవేయడంలో విఫలం చెందు తారని ఆవేదన వ్యక్తం చేసారు. కావున ఒడియా ఉపాధ్యాయులకు వేరు వేరుగా క్లస్టర్‌లు కొనసాగించినప్పటికి ప్రత్యేకంగా ఒడియా ట్రైనింగ్ కాంప్లెక్స్‌లు వివిధ మండలల్లో గల ఒడియా ఉన్నత పాఠశాలలో లేదా స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ నందు ఒక దగ్గర నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులకు మరియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర పాఢీ,ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి, ఉపాధ్యక్షుడు రామహరి పాఢీ, సురేంద్ర పండి, సంయుక్త కార్యదర్శులు బేసి కృష్ణమూర్తి, జయరామ్, మురళీ,ఎన్.రవికుమార్, ఎన్.గోవిందరాజ్, పట్టిక లావన్య, సుదర్శన బెహరా పాల్గొన్నారు.

మానవాళి కోసం రక్తం చిందించిన ఏసుక్రీస్తు
ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రపంచ మానవాళి కోసం రక్తం చిందించిన ఏసుక్రీస్తు కరుణామయుడని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలో హౌస్ ఆఫ్ గాడ్ చర్చిను, హడ్కో కాలనీ లోని మన్నా చర్చ్‌ను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన ఏసుక్రీస్తు పుట్టిన రోజు సంధర్భంగా కేక్‌లను కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయమని, శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన ఏసుక్రీస్తు శాంతి దూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఒక మతానికే కాదని, ప్రపంచ మానవాళికి మేలు చేసేవన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ, శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గలో పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎంహెచ్ఓ, డా.మెండ ప్రవీణ్, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసువల్లి కృష్ణబాబు, 20వ వార్డు మెంబర్, బతకల సంతోషి, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, బైరి భాస్కరరావు, కింజరావు రామారావు, సరివల్లి మధు, బలగ భారతి, గొలివి రామారావు, పుచ్చల కల్పన, భూలక్ష్మీ, దంత త్రినాధరావు, తంగి తారకేశ్వరరావు, బతకల గోపి, హౌస్ ఆఫ్ గాడ్ చర్చి, పాస్టర్, కాలేబు, మన్నా చర్చ్, పాస్టర్, కింజరావు చిన్నవాడు తదితరులు పాల్గొన్నారు.

శాంతి దూత..ఏసుక్రీస్తు : ఎస్.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి, బెవర రాము



విశాలాంధ్ర - నరసన్నపేట : లోక రక్షకుడు ఏసుక్రీస్తు శాంతి దూత అని ఎస్.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి, బెవర రాము అన్నారు. బుధవారం పెద్దపేట వీధిలోని కల్వరి బాప్టిస్ట్ చర్చ్‌లో జరుగుతున్న క్రిస్టమస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, 40మంది పేదవారికి బట్టలు అందచేశారు. అనంతరం రాము మాట్లాడుతూ ప్రపంచంలో మానవాళికి క్రీస్తు బోధనలు సందేశాన్ని అందిస్తాయని తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త, కలివరపు వామనమూర్తి తన చేతుల మీదుగా ప్రముఖులకు సన్మానాలు చేసి, జ్ఞాపికలు అందచేశారు. కల్వరి బాప్టిస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కల్వరి బాప్టిస్ట్ చర్చ్, పాస్టర్, రెవెరెండ్ జాన్ డేవిడ్, రెవరెండ్ కిరణ్ మణి, రవికుమార్, జాన్ విల్సన్, జీవన్, ప్రవీణ్, శరత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఉన్న సిద్ధాశ్రమంలో బుధవారం నిర్వహించిన లక్ష బిల్వార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సిద్ధాశ్రమం ప్రతినిధులు, లింగరాజు స్వామి ఆధ్వర్యంలో ఆయన శివ లింగానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి.ఎం.హెచ్.ఓ, డా.ప్రవీణ్, సిద్ధాశ్రమ ప్రతినిధులు, తంగుడు జోగారావు, బోయిన ఆనందరావు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణం నాయుడు, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసువల్లి కృష్ణబాబు, నరసన్నపేట వంశధార డిస్ట్రబ్యూటరీ కమిటీ ఛైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, టిడిపి ప్రతినిధులు, బైరి భాస్కరరావు, గొద్దు చిట్టిబాబు, జామి వెంకటరావు, కింజరాపు రామారావు, పీస కృష్ణ, గొలివి రామారావు, బతకల గోపి, బలగ ప్రహర్షకుమార్ పాల్గొన్నారు.

అర్హులైన ఎస్‌ఏలకు జేఎల్‌గా పదోన్నతులు కల్పించాలి
ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ



విశాలాంధ్ర - ఆముదాలవలస : స్కూల్ అసిస్టెంట్లుగా అపార అనుభవం ఉన్న అర్హులైన ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులు కల్పించాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి, గురుగు బెల్లి రమణ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల బోధనా అనుభవాన్ని పక్కనపెట్టి ఎలాంటి భోధనా అనుభవం లేని వారికి పదో న్నతుల ఉత్తర్వులు ఇచ్చి పదోన్నతులకు రంగం సిద్ధం చేయించడం ఎంత వరకూ సమంజసమని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు 223 తక్షణమే రద్దుచేసి అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ గా పదో న్నతి కల్పించాలన్నారు. పాఠశాల విద్యా శాఖలో 20ఏళ్ళ కిందట స్కూల్ అసిస్టెంట్ గా విధుల్లో చేరి ఈ రోజుకీ స్కూల్ అసిస్టెంట్ గానే కొనసాగుతు న్నారని జిల్లాలో వేలకొద్దీ స్కూల్ అసిస్టెంట్లు జూ నియర్ లెక్చరర్ పదోన్నతులకు అన్ని అర్హతలు కలిగివున్నా పదోన్నతికి నోచుకోకుండా అలానే ఉన్నారని వివరించారు. స్కూల్ అసిస్టెంట్‌లకు జెఎల్ పదో న్నతులు గుదిబండగా ఉన్న ప్రభుత్వ ఉత్తర్వు 223ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జే యల్ పదో న్నతలు కల్పించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జెండర్ వివక్ష వద్దు..జాతి అభివృద్ధి ముద్దు
ఏపీఎం పైడి కూర్మారావు



విశాలాంధ్ర - మందస : సమాజంలో స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం లేకుండా, జెండర్ వివక్ష వద్దు అని జాతి అభివృద్ధి ముద్దు అని వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోగల సువర్ణపురం గ్రామ సంఘం మహిళలతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఇంటిలో గాని, పని ప్రదేశాలలో, పాఠశాలలు, కళాశాలలో గాని ఏవిధమైన హింసకు తావు లేకుండా మంచి వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని వివరించారు. మహిళలు సక్రమంగా అన్ని విషయాలపై అవగాహన పొంది మహిళా సంఘాల ద్వారా పొందిన రుణాలతో ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి పథంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ ముఖలింగం, వీ.వో.ఏ. అను, మహిళా స్వయంశక్తి సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రపంచ శాంతి సాధ్యం : వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన



విశాలాంధ్ర - నరసన్నపేట : ఆధ్యాత్మిక తతోనే ప్రపంచ శాంతి సాధ్యమవుతోందని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం స్థానిక సిద్ధాశ్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప మండల పూజ సంధర్భంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కృష్ణదాస్ శివ లింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకర రావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, తంగుడు జోగారావు, ముద్దాడ బైరాగినాయుడు, రాజాపు అప్పన్న, వైసిపి జిల్లా వాణిజ్య అధ్యక్షులు, కె.సిహెచ్.బి.గుప్తా, సురంగి నర్సింగరావు, కణితి కృష్ణారావు, బగ్గ రమణయ్య పాల్గొన్నారు.

సాంప్రదాయ వైద్య విధానం అవలంబించాలి
ఆయుష్ వైద్యాధికారిణి డా.సీతామహాలక్ష్మి

విశాలాంధ్ర - నరసన్నపేట : నేడు మారుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా ప్రజలు సాంప్రదాయ వైద్య విధానం అవలంబించాలని మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్ వైద్యాధికారిణి, డా.వెలమల సీతామహాలక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలో పలు వీధుల్లో సాంప్రదాయ వైద్య విధానం పట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యానికి గురైన వెంటనే మెడికల్ షాపులకు వెళ్ళి, మందులు కొనుగోలు చేస్తున్నారని, దీనివలన క్యాన్సర్‌కు గురై చాలా మంది చిన్నవయస్సులో మృతి చెందుతున్నారని తెలిపారు. సాంప్రదాయ వైద్య విధానం ప్రకారం చిన్న అనారోగ్య సమస్యలు వస్తే, వెంటనే ఆయుర్వేదిక్ మందులు కొనుగోలు చేసి, వాడినట్లయితే దీనివలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్. శశికళ, ఆరోగ్య సహాయకులు, ఏ.పద్మరాజు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో శిధిల భవనాలను తొలగించండి

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండలం కొమనాపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో శిధిలా వస్థకు చేరిన భవ నాలను తొల గించాలని విద్యార్థులు తల్లి దండ్రులు కోరుతున్నారు. పాఠశాలకు వెళ్లే సమ యంలో వచ్చే సమయంలో విశ్రాంతి సమయంలో అదే ప్రాంతంలో పిల్లలు ఆడుతూ ఉంటారని, అటువంటి సమయాల్లో శిథిల భవనాలు ఏమైనా పిల్లలపై పడితే ప్రాణం నష్టం తప్పదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అధికారులు పరిశీలించి నిరుప యోగంగా ఉన్న ఈ భవనాలను తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎటువంటి ప్రాణా పాయం కలగకముందే వీటిని తొలగించాలని కోరారు.

విద్యుత్ చార్జీల పెంపుపై వైసీపీ రేపు నిరసన

విశాలాంధ్ర - ఆముదాలవలస : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లోనే అమాం తం విద్యుత్ ఛార్జీలను పెంచారని వైసీపీ నియోజ కవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నా రు.వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ప్రతి నియోజకవర్గంలో తలపెట్టిన లికరెంటు చార్జీల బాదుడుపై వైస్సార్సీపీ పోరుబాటలి నిరసన కార్యక్రమానికి ఈ నెల 27 వ తేదీన ఉదయం 10 గంటలకు ఆమదాలవలస రైల్వే స్టేషన్ దరిలో గల వన్ వే జంక్షన్ వద్ద నిర్వ హించబడును. విద్యుత్ ఛార్జీల పెంపు పై పోరుబా టలో నియోజకవర్గ కేంద్రమైన రైల్వే స్టేషన్ వన్వే ట్రాఫిక్ దరి వద్ద ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి వై ఎస్ ఆర్ సి పి నాయ కులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు మరియు వివిధ ప్రజా సంఘాలు పాల్గొని కార్యక్రమం విజ యవంతం చేయాలని కోరారు.

పొందూరులో వైభవంగా 'క్రిస్మస్ సందడి'

విశాలాంధ్ర - పొందూరు : మండల ంలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు సందడి ఏర్పడింది. క్రిస్టియన్ సోదరులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే చర్చిలలో క్రిస్టియన్లు ప్రార్థనలు చేసారు. చర్చిలు ఏసుకీర్తనలతో హోరెత్తాయి. మండలకేంద్రంలో పార్వతీనగర్ కాలనీలో ఉన్న సిఎంసీ చర్చి క్రిస్మస్ వేడుకలలో స్థానిక ఎంఎల్ఏ కూన రవికుమార్ పాల్గొన్నారు. వేడుకలు పాస్టర్ ప్రభుదాస్, బ్రదర్ జీవన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈసంద ర్భంగా క్రిస్టియన్ సోదరులకు ఎంఎల్ఏ రవికుమార్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ వేడుక లలో టీడీపీ నాయకులు బి.శంకరబాస్కర్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం బారువ గ్రామంలో సీనియర్ వైసీపీ నాయకులు భువనేశ్వర్ పాణిగ్రాహి తల్లి లలితాంబ పాణిగ్రాహి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైసీపీ నేత పిరియా సాయిరాజ్‌లు బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర రజనీకుమారి, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, తెప్పల ధర్మారావు, దున్న తిరుపతి, మదనాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్ర రాజధాని అమరావతిలో పౌర సరఫరా శాఖ నిర్వహించిన ఎస్సై రైటింగ్, వక్తృత్వ పోటీల్లో కపాసుకుద్ది గ్రామానికి చెందిన పి. పవిత్ర రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఎల్.కృష్ణారావు తెలిపారు.కవిటి మండలంలో గల కపాసుకుద్ది గ్రామానికి చెందిన పి.పవిత్ర శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకామ్ తృతీయ సంవత్సరం చదువుతూ ఎస్సై రైటింగ్, వక్తృత్వ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో పాల్గొని ప్రథమ బహుమతికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రథమ స్థానం కైవసం చేసుకున్న పవిత్ర రాష్ట్ర పౌరసరపరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా బహు మతిని అందుకుంది. ఈ సందర్భంగా పవిత్రకు కళాశాల సీనియర్ అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర్ నారాయణ, పద్మావతి,సిహెచ్ కృష్ణారావు, ప్రభాకర్, లలిత భాయ్, సంతోష్ పట్నాయక్, పావని, పలువు అధ్యాపకులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

పలాసలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా సమావేశం
జిల్లా ప్రణాళిక పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం రామక్రిష్ణాపురం సత్యసాయి విద్యావిహార్ ఆవరణలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు జిల్లా స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు 2025 సంవత్సరంలో సత్యసాయి సేవా సంస్థలతో చేయవల్సిన సేవా కార్యక్రమాల జిల్లా ప్రణాళిక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూర రామచంద్రరావు, జోనల్ కన్వీనర్ బైరాగి మాస్టర్, పలాస ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, బోయిన నరసింహామూర్తి. నాగేశ్వరరావు, వివివిఎస్ నారాయణమూర్తి, తాళాసు శ్రీను, మల్లా శరత్, సమితి, భజన మండలి కన్వీనర్లు, కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఏరులై పారిన వైన్



విశాలాంధ్ర - పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కొత్త పారసాంబ గ్రామ సమీప జాతీయ రహదారిపై బుధ వారం ఉదయం వాహనం నుంచి కొన్ని వైన్ బాటిల్స్ తో కూడిన బాక్సులు జారిపడ్డాయి.దీనిని గమనించకుండా వాహన డ్రైవర్ ముందుకు పోవడంతో.. శాసనాం గ్రామ సమీపంలో మరోసారి వైన్ బాటిల్ బాక్సులు రహదారిపై జారిపడ్డాయి. శ్రీకాకుళం నుంచి పలాస వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మందుబాబులు కొన్ని వైన్ బాటిల్స్ తీసుకుపోగా.. మరికొన్ని గాజు సీసాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారిపై వైన్ ఏరులై పారింది. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ.. రోడ్డుపై ఉన్న గాజు పెంకులను తొలగించారు.

వాడవాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి, కళింగపట్నం, కపాసుకుద్ది గ్రామాలలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా చర్చలను నిర్వా హకులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా కవిటి గ్రామంలోని చర్చిలో మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినాన చుట్టుపక్కల గ్రామాల నుండి క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో చర్చి కి వచ్చి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరంగి మధు, బెందాళం సురేష్, బి.శివ, మురళి ప్రకాష్, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

వెంటాడుతున్న వాన గండం

విశాలాంధ్ర - కవిటి : అల్పపీడనం రైతులను వెంటాడుతుంది. దీంతో కురుస్తున్న వానలతో అన్నదాతలు భయపడిపోతున్నారు. పండిన పంటను కాపాడుకోవడానికి అవస్థలు పడుతున్నారు.ఒక రోజు మబ్బులతో ఉండి మరో రోజు వర్షాలు రావడంతో ఏమీ చేయాలో తెలిక ఆందోళన చెందుతున్నారు. సోమవారం మబ్బుల తో సరిపెట్టిన వాతావరణం మంగళవారం వర్షం కురువడంతో పంటను కాపాడుకోవడానికి అవస్థలు పడుతున్నారు. కవిటి మండలంలో కవిటి, పుటియదల, జగతి, బెజ్జిపుట్టుగ, కర్రివాని పాలెం, ఇద్దివానిపాలెం, కుసుంపురం, బల్లిపుట్టుగ, మాణిక్యపురం బీల ప్రాంతంలో రైతులు పంటను కాపాడుకోవడానికి అవస్థలు పడుతున్నారు. వర్షలతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా. మాజీ ప్రధాని వాజ్ పాయ్ జన్మదినం

విశాలాంధ్ర - కొత్తూరు : భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకుడు, భారతదేశ మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న దివంగత అటల్ బిహారి వాజ్ పాయ్ 94వ జయంతి. సందర్భంగా పాతపట్నం మండలం సరాలి పాతపట్నం నియోజక వర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం భారతదేశానికి అటల్ బిహారీ వాజ్ పాయ్ చేసిన అనేక సంస్కరణలు నేటికీ వాటి ప్రతిఫలాలు మనకు అందుతు న్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బడియాల బాబురావు, రాజారావు, రామకృష్ణ, భాస్కరరావు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య సమరయోధులు 'టంకాల' జయంతి

విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, టంకాల శశిభూషణ గుప్త జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్.వి.సి.టి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో శశిభూషణ గుప్తా విగ్రహానికి ఎస్.వి.సి.టి ప్రతినిధులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, తంగుడు శ్రీధర్, కొత్తవీధి వార్డ్ మెంబర్, బి.ఎల్.శర్మ, నాయుడు రమేష్ కుమార్, ఎస్.వి.సి.టి ప్రతి నిధులు, రమేష్, కాంతారావు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర - ఆముదాలవలస : స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో క్రిస్టమస్ వేడు కలు ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపి ఎంతో పవిత్రంగా భావిస్తారని జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామ యుడుగానూ దయామయుడుగానూ ప్రపంచ ంలోని క్రైస్తవులతో ఆరాధనలను అందుకుం టున్నాడని మనము వెన్నవంటి మనసు,తేనె వంటి పలుకు,వెన్నెల వంటి చూపు జీసస్ నుండి నేర్చుకోవాలని అంద రికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు మరియు చిన్నారులకు నా ఆశీస్సులు అని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.యెస్.మణి తెలిపారు. బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఏసు అంటే రక్షకుడు అని అర్థం అని నార్త్ ఆంధ్రా జోనల్ ఇన్చార్జ్ యన్ వెంకటేష్ అన్నారు.అమ్మ పొత్తిళ్లలో పడుకుని ఉంటాడని, ఇవే మీకు ఆనవాళ్లని, అత డే లోకరక్షకుడు' అని చెప్పాడు. గొర్రెల కాపర్లతో ఈ విషయం గురించి చెబుతుండగానే ఆ ప్రాంత మంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది అని పాఠశాల ప్రిన్సిపాల్ ఏమ్.టి నేష్ అన్నారు. కార్యక్రమములో డీన్ , ఉపాధ్యా యులు మరియు చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులు ధరించిన శాంతా క్లాజ్, మేరీ, జోసెఫ్ వేషధారణలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయం,,,,.

ఆమదాలవలస పట్టణం కృష్ణాపురం సమీపంలో గల గ్రేస్ గాస్పల్ చర్చ్ లో బుధవారం క్రిస్మస్ సంద ర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలలో సుమధుర గీతములు పాడుతూ దేవు ని ఆరాధించిరి దైవవాక్కులను పాస్టర్ జి. శామ్యూ ల్ వరం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని అన్నారు. చిన్నారులు పాటలు, పాడుతూ, నాట్య ములు చేస్తూ దేవుని మహిమలు వంచిపెట్టారు. అనంతరం కృపావరం దంపతులు పేదలకు వస్త్ర ములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోర గోవిందరావు, జె.కె.వెంక బాబు, డాక్టర్ తాతయ్య లు, బోర రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలతో మానవాళికి మేలు,,,,,

ఏసుక్రీస్తు లోకరక్షకుడని, ఆయన ఆశీస్సులు అందరికీ ఉండాలని పాస్టర్లు కృపారావు, అశోక్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గల ఆంధ్ర బాపిస్టి చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల కేకును కట్ చేసి ఆనందంగా జరుపారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మా త్రమే సంబంధించినవి కావని, యావత్తు మాన వాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ, శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకరరావు, రమణ, చిన్నారావు, సూర్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.